క్లుప్తంగా

నేడు విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవం



మరికల్: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన దత్తలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం నుంచి విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు చైతన్య, రాములు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ప్రతిష్ఠాపనోత్సవాల్లో భాగంగా రెండు రోజులు పూజ కార్యక్రమాలు ముగిసిన తర్వాత మూడోరోజు శివపార్వతులు, కాలభైరవుడు, అభయాంజనేయ స్వామి, నవగ్రహా, నాగదేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

'కులగణన' నిర్ణయం చారిత్రాత్మకం

నర్వ: జనగణనతో పాటు దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనకు వ్యతిరేకంగా పనిచేసిందని దుయ్యబట్టారు. ఓట్లు, సీట్లు కోసమే పాకులాడిన కాంగ్రెస్ కులగణన అంశాన్ని రాజకీయ సాధనంగా ఉపయోగించుకుందని ఎద్దేవా చేశారు. కొందరు స్వార్థపూరిత నాయకులు కులగణనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో జనగణనతో పాటు కులగణనను తప్పకుండా చేసి తీరుతుందన్నారు.

7 వరకు ఇంటి పన్ను చెల్లింపుపై రాయితీ



మద్దూరు: మున్సిపాలిటీలో ఈ నెల 7 వరకు 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్ను చెల్లించే వారికి 5 శాతం రాయితీ ఉంటుందని కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు. గురువారం మద్దూరు పట్టణంలో ఇంటి పన్ను వసూలు చేశారు.

'అనర్హులకే ఇందిరమ్మ ఇళ్లు'

మాగనూర్: రాష్ట్ర ప్రభుత్వం పేదలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని ఒకవైపు చెబుతున్నా.. ఎక్కడ కూడా అర్హులకు అందడం లేదని కోల్పూర్ గ్రామ పంచాయతీలోని పుంజనూర్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎంపిక చేసిన వారి పేర్లలో చాలా మంది అనర్హులే ఉన్నారని ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులను మాత్రమే లిస్టులో ఎంపిక చేశారని ఆరోపించారు. గ్రామంలో చాలా మంది నిరుపేదలు పూరి గుడిసెల్లో జీవిస్తున్నారని, అలాంటి వారిని కాదని ఇళ్లు ఉన్న వారిని ఎంపిక చేయడం ఏమిటని ప్రశ్నించారు. అధికారులు చొరవ తీసుకుని నిరుపేదలకు ఇళ్లు వచ్చే విధంగా చూడాలని కోరారు.

ఆధ్యాత్మిక వాతావరణంతో ఆయుష్షు వృద్ధి

నవాబుపేట: ఆధ్యాత్మిక వాతావరణం మనిషి ఆయుషు పెంచుతుందని మాజీ ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తీగలపల్లిలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న దేవతా విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఉత్సవాల్లో వారు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు అందరూ కలిసికట్టుగా దేవాలయం నిర్మించి.. దేవతా విగ్రహాలను ప్రతిష్ఠించడం అభినందనీయమన్నారు. అదే విధంగా తీగలపల్లి, ఇప్పోనిబావి గ్రామాల్లో నిర్వహించిన దేవతా విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమంలో వారు పాల్గొని పూజలు చేశారు.సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, మాజీ జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అనంతయ్య, నారాయణ, చెన్నప్ప, జంగయ్య, రాజు, కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మే డేను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని శ్రీజయరామ మారుతి షోరూంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 50మంది ఉద్యోగులు రక్తదానం చేశారు.



మక్తల్‌లో కార్మికులను సన్మానిస్తున్న గోపాలం



మద్దూరులోని పెదిరిపాడ్ చౌరస్తాలో..



మద్దూరులోని పాతబస్టాండ్ చౌరస్తాలో..

కార్మిక వ్యతిరేక విధానాలు సరికాదు

సాక్షి, నెట్‌వర్క్: అమరుల పోరాట ఫలితంగా వచ్చిన కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు అన్ని కార్మికల సంఘాలు సంఘటితంగా పోరాడాలని ఆయా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మే డే ను పురస్కరించుకొని గురువారం జిల్లా వ్యాప్తంగా కార్మికులు ఎర్ర జెండాలను ఎగురవేసి సంబురాలు చేసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని ఆరోపించారు. కార్మికుల సంక్షేమానికి కృషి చేయకుంటే భవిష్యత్‌లో మూల్యం చెల్లించుకుంటాయన్నారు.

■ మాగనూర్ బస్టాండ్ చౌరస్తాలో సీఐటీయూ జిల్లా నాయకుడు అంజనేయులు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు భరత్‌కుమార్, సీఐటీయూ నాయకులు అంజనేయులు, డీవైఎఫ్ఐ నాయకులు నరేష్, సురేష్, నర్సింహులు, భీమేష్, సురేష్, రాజు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

■ మక్తల్ మున్సిపాలిటీలో పనిచేసే 70 మంది కార్మికులను, గంజిలో పనిచేసే 30 హమాలీలను పింఛనర్ల సంఘం మక్తల్ అధ్యక్షుడు, విశ్రాంత పీఈటీ గోపాలం ఘనంగా సన్మానించారు.

■ కృష్ణా మండలంలోని టైరోడ్డులో ఐఎఫ్‌టీయూ నాయకులు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఏజీ బుట్టో, మెకానిక్ సంఘం నాయకులు ఆంజనేయులు, చంద్రు, హుసేనప్ప, మహాదేవ్, మల్లేష్, ఆశప్ప తదితరలు పాల్గొన్నారు.



మరికల్‌లో మే డే వేడుకల్లో పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలు

■ ఊట్కూరులో ఏఐటీయూసీ, సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, మండల అధ్యక్షుడు నారాయణ, నాయకులు రామాదేవి, బాలమణి పాల్గొన్నారు.

■ నర్వ అంబేడ్కర్ చౌరస్తాలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు గొల్ల రాంచంద్రి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీయుసీఐ జిల్లా అధ్యక్షుడు కిరణ్, జిల్లా కోశాధికారి కొలిమి రాములు, రాంచంద్రి, కేశవులు, నర్సిములుగౌడ్, ఫక్రుద్దీన్, కడపన్న, చింటు, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

■ కోస్గి, గుండుమాల్ మండల కేంద్రాల్లోని శివాజీ చౌరస్తా, విద్యుత్ ఉపకేంద్రంలో విద్యుత్ కార్మికులు, సీపీఎం, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తల ఆధ్వర్యంలో మే డే వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నర్సిములు, కృష్ణమౌర్య, అరుణ్‌కుమార్, దస్తయ్య, రాంచందర్, విజయ్, మోహన్, బసిరెడ్డి, మల్కయ్య, వెంకటేష్, రాజునాయక్, రఘు తదితరులు ఉన్నారు.

■ మరికల్ మండల కేంద్రంలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా వెళ్లి కార్మిక జెండాను ఆవిష్కరించారు. మహిళా సమాఖ్య భవనం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు మే డే ఉత్సవాలు నిర్వహించుకున్నారు.బాల్‌రాం, శ్రీనివాస్, గోపి, చిన్నబాలు, రవి, బాలప్ప పాల్గొన్నారు.

■ కొత్తపల్లి మండలంలోని భూనీడులో టీయూసీఐ ఆధ్వర్యంలో కార్మికులు ర్యాలీ నిర్వహించి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నర్సింహ, కొండప్ప, మహిపాల్, హనుమంతు, గోవర్ధన్, తిరుమలేశ్, కిష్టప్ప పాల్గొన్నారు.

■ మద్దూరు పాతబస్టాండ్ చౌరస్తాలో టీయూసీఐ, పెదిరిపాడ్ చౌరస్తాలో సీఐటీయూ ఆధ్వర్యంలో మే డే జెండా ఆవిష్కరించారు. ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో నర్సింలు, శశికళ, మహమ్మద్‌అలీ, అంజి, నర్సిములు, అశోక్, శ్రీహరి, మధుసూదన్, మహిపాల్, వెంకటమ్మ, తిరుపతమ్మ, పుష్ప, లక్ష్మి, గోపాల్, కృష్ణ, హన్మంతు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

■ నారాయణపేట మండలంలోని కోటకొండలో కార్మికులు మే డే జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ గ్రామ కార్యదర్శి భీమేష్, సీపీఐ ఎంఎల్ జిల్లా నాయకులు యాదగిరి, జయలక్ష్మి, హాజీ మలాంగ్, టీయూసీఐ రాష్ట్ర నాయకుడు నరసింహ, రవి, మిట్టి కాశీం పాల్గొన్నారు.



ఊట్కూరులో..



టైరోడ్డులో..



కోటకొండలో..



కోస్గి విద్యుత్ ఉపకేంద్రంలో..



నర్వ అంబేడ్కర్ చౌరస్తాలో..



భూనీడులో..



మాగనూర్‌లో..

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి



బ్రిడ్జి పనులకు భూమిపూజ చేస్తున్న నాయకులు

కోస్గి రూరల్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం రూ.2.50 కోట్లతో ముక్తిపాడ్ నుంచి ముంగిమళ్ల బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజను చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తిరుపతిరెడ్డి ఆదేశాల మేరకు అన్ని రంగాల్లో కోస్గి మండలాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిప్రసాద్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, ప్రశాంత్, రవి, రాము తదితరులు ఉన్నారు.

వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం



మాగనూర్‌లో వేసవి శిక్షణ శిబిరం పారంభిస్తున్న ఉపాధ్యాయులు

మద్దూరు: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, యంగ్ ఇండియా ఆధ్వర్యంలో మద్దూరులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కబడ్డీ వేసవి శిక్షణ శిబిరాన్ని ఎంఈఓ బాలకిష్టప్ప గురువారం ప్రారంభించారు. ఈ వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రీడలతో పాటు గణితం, డ్రాయింగ్, యోగాలో మెలుకువలు నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సవిత, ఫిజికల్ డైరెక్టర్ వెంకటప్ప, ఉపాధ్యాయులు బాలాజీ, రఘు, సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: విద్యార్థుల్లో మానసిక సామర్థ్యాన్ని పెంచడానికి కళలు, చదువు, ఆట, పాట, పాఠశాలలకు విద్యార్థులు ఆకర్శితులు అవ్వాలనే లక్ష్యంతో మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు బాబురెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు శిక్షణ శిబిరం యొక్క ఉద్దేశాన్ని వివరించారన్నారు. ప్రధానంగా డ్రాయింగ్, చెస్, క్యారమ్స్, నాట్యం, వ్యాసరచన వంటి సహపాఠ్య కార్యక్రమాలు, ఆటలపై శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీఆర్పీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల అడ్డా ధన్వాడ

ధన్వాడ: క్రీడాకారులకు అడ్డగా ధన్వాడ మండలం పేరు గాంచిందని జిల్లా క్రీడాశాఖ అధికారి వెంకటేష్‌శెట్టి అన్నారు. గురువారం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో మే 1 నుంచి జూన్ 6 వరకు ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా ధన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నెట్‌బాల్ సమ్మర్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ఉమ్మడి జిల్లాలో రెజ్లింగ్, నెట్‌బాల్ అంటే ధన్వాడ పేరు మాత్రమే వినిపిస్తుందన్నారు. అలాగే జిల్లా నుంచి 107 మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచారని కొనియాడారు. కార్యక్రమంలో కోచ్ రామ్మోహన్‌గౌడ్, నెట్‌బాల్ సంఘం సీనియర్ ఉపాధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, ఉపాధ్యక్షులు ఆనంద్‌గౌడ్, సీనియర్ క్రీడాకారుడు రాము, వీరేష్‌కుమార్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





మద్దూరు బాలుర పాఠశాలలో.. , ధన్వాడలో క్రీడాకారులతో డీవైఎస్ఓ వెంకటేష్‌శెట్టి


5న భగత్‌సింగ్ విగ్రహావిష్కరణ



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

మాగనూర్ (మక్తల్): మక్తల్ పట్టణంలోని నారాయణపేట్ చౌరస్తాలో మే 5న నిర్వహించే భగత్‌సింగ్ విగ్రహావిష్కరణకు యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని భగత్‌సింగ్ విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు ఐబీ నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, వాల్‌పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమానికి జగన్మోహన్‌సింగ్ (భగత్‌సింగ్ మేనల్లుడు) ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ, కిరణ్, భగవంతు, భాస్కర్, ఏజీ భుట్టో, చెన్నప్ప, బాబు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం



పరీక్షిస్తున్న వైద్యుడు భాస్కర్‌గౌడ్

కోస్గిరూరల్: జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరం విజయవంతమైందని వైద్యుడు భాస్కర్‌గౌడ్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించిన శిబిరంలో 40 మందికి పరీక్షలు చేయగా.. వారిలో 25 మందికి కంటిలో శుక్లాలు ఉన్నట్లు గుర్తించారు. వీరికి జిల్లాలోని రాంరెడ్డి కంటి ఆస్పత్రిలో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పూర్ణచంద్ర యాదవ్, జిల్లా కేబినేట్ ఉపాధ్యక్షుడు బెజ్జు వెంకట్రాములు, వెన్న శేఖర్ ఉన్నారు.

మసీదు లెక్కల వెల్లడి

దేవరకద్ర రూరల్: దేవరకద్రలోని జామియా మసీదు లెక్కలపై కోశాధికారి ఫారూక్ అలీ వివరణ ఇచ్చారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. మసీదుకు సంబంధించిన డబ్బులను వాడుకున్నట్లు తనపై కొందరు అసత్య అరోపణలు చేస్తున్నారని అన్నారు. పదేళ్ల నుంచి మసీదు దుకాణ సముదాయం నుంచి రూ. 46లక్షలు వచ్చినట్లు వివరించారు.

ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం





కొత్తపల్లిలో విద్యార్థిని సన్మానిస్తున్న గ్రామస్తులు, కోస్గిలో నిహారికను సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

కోస్గి రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరచిన పలువురు విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు గురువారం ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిహరిక 572 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచారు. ముశ్రీఫా ఉన్నత పాఠశాలలో శివలీల 544 మార్కులు సాధించడంతో ప్రధానోపాధ్యాయుడు, మాజీ కౌన్సిలర్లు వారి తల్లిదండ్రులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో శేఖరయ్య, శివరాములు, రాజెందర్‌రావు, బాలేష్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కొత్తపల్లి: మండలంలోని నిడ్జింత ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి వి.శిరీష పదో తరగతి ఆంగ్ల మాధ్యమంలో 535 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, విజయ్ కుమార్, జగ్గప్ప, కృష్ణారెడ్డి, శివశంకర్, పాండునాయక్, ఎండీ నవాబ్, అంజిలప్ప తదితరులు శిరీషను శాలువాతో సత్కరించారు.

హజ్రత్‌జిందా షావలి గంధోత్సవం

నారాయణపేట ఎడ్యుకేషన్: మండలంలోని సింగారంలో హజ్రత్‌జిందా షావలి గంధోత్సవ వేడుకలను బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు సాగిన ఈ వేడుకల్లో భాగంగా మాజీ సర్పంచ్ కొత్తకాపు నాగిరెడ్డి ఇంటి నుంచి గంధోత్సవాన్ని గ్రామపుర వీధుల గుండా గ్రామ శివారులోని హజ్రత్ షావలి దర్గా వద్దకు చేర్చారు. దారి పొడువున మహిళలు నీళ్లు పోస్తూ మొక్కులు తీర్చుకున్నారు. అర్ధరాత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గురువారం ఉదయం ప్రత్యేక ప్రార్థనల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



ప్రార్థనలు చేస్తున్న గ్రామస్తులు

కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సిద్రామప్ప, సుధాకర్‌రెడ్డి, బస్వరాజ్, గౌస్, మున్నా, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

నిప్పంటుకొని రెండు పశువులు మృతి



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఆత్మకూర్: ప్రమాదవశాత్తు పశువుల కొట్టానికి నిప్పంటుకుని రెండు పశువులు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాలు.. మండలంలోని మూలమళ్లకు చెందిన రైతు పెద్ద కర్రెన్న గ్రామ శివారులోని తన పశువుల కొట్టంలో రెండు ఎద్దులు, రెండు గేదెలు, ఒక దూడకు గురువారం 10 గంటల సమయంలో పశువులకు దాణ, నీళ్లు పెట్టి కొట్టంలో కట్టేసి ఇంటికి వచ్చాడు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో పశువుల కొట్టానికి నిప్పంటుకుందని స్థానికులు సమాచారం ఇవ్వడంతో.. అక్కడికి చేరుకునే లోపే ఒక గేదె, ఎద్దు మంటల్లో చిక్కుకొని మరణించాయి. మిగితా పశువులు తాళ్లను తెంచుకుని ప్రమాదం నుంచి స్వల్పగాయాలతో బయటపడ్డాయి. పక్కపొలం రైతు తన పొలంలోని మొక్కజొన్న చొప్పను తగులబెట్టడంతోనే మంటలు పశువుల కొట్టం వరకు వ్యాపించి పశువులు మృతిచెందాయని రైతు కర్రెన్న కన్నీరుమున్నీరయ్యాడు. విషయం తెలుసుకున్న పశువైద్యాధికారులు ఘటన స్థలానికి చేరుకుని గాయపడిన పశువులకు వైద్యం అందించారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు విచారణ చేపడుతున్నారు. తనకు న్యాయం చేయాలని నష్టపరిహారం అందించాలని రైతు కోరుతున్నాడు.